

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

మంగళవారం 10 ఫిబ్రవరి 2026




8లో



## వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం

- అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా మెట్లపూజ

8లో



చిన్నశేషవాహనంపై..

శ్రీ వేణుగోపాల కృష్ణుడి అలంకారంలో

## కల్యాణ శ్రీనివాసుడు





## సూపర్‌సిక్స్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే

# లడ్డూ డ్రామాలు

చంద్రబాబు నాయుడు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్

-సూపర్ సిక్స్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే లడ్డూ డ్రామాలు..
- వేంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారు
- అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై బురద చల్లడానికే చంద్రబాబు ఈ నీచమైన రాజకీయాలకు నిదర్శనం
- ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్** అధికారం కోసం అబద్ధాలను పుట్టించడంలో చంద్రబాబును మించిన వారు లేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు భక్తుల ఆరాధ్య దైవం వేంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారు " అని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలవేటి సంజీవయ్య నిప్పులు చెరిగారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయనకూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రంగా విమర్శించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు చేసిన దుర్మార్గమైన ప్రచారానికి ఆయన తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన అబద్ధపు హామీలను అమలు చేయలేక, ఆ వైఫల్యాల నుండి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే తిరుమల లడ్డూ అంశాన్ని చంద్రబాబు ఎంచుకున్నారని సంజీవయ్య ఆరోపించారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె కలిసిందని సాక్షాత్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ అబద్ధాలను వల్లివేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సిబిఐ ద్వారా జరిగిన మిగతా 2లో..



- సామాన్య భక్తులకు పెద్ద పీట, ఆరు కోట్ల రూపాయలతో శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు,
- కైలాస నాథుని సన్నిధిలో రంగవల్లులు,
- క్యూ లైన్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రముఖులకు ఆహ్వానం



## శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం..

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** దక్షిణ కైలాసంగా ఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఫిబ్రవరి 10 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వ తేదీ వరకు మొత్తం 13 రోజులు పాటు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ ఏడాది మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి శ్రీకాళహస్తి దేవస్థానం అంగరంగ వైభవంగా మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణలతో, గోపురాలకు రంగులు, హరివిల్లు లాంటి ముగ్గులతో, చల్వ పందిళ్లు, శ్రీ స్వామి అమ్మవార్లు ఉత్సవాలు వాహనాలు బంగారు వాహనాలకు పెయింటింగ్ వంటి పనులు చేస్తున్నారు. ఈ ఏడాది మహాశివరాత్రి ఏర్పాట్లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి ఆలయ ఈవో టీ బాపిరెడ్డి, మిగతా 5లో..

## పోలీసు ప్రధాన కార్యాలయంలో

# పిజిఆర్ఎస్‌కు 87 అర్జీలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు అదనపు ఎస్పీల ఆధ్వర్యంలో కార్యక్రమం మొత్తం 87 ప్రజా ఫిర్యాదుల స్వీకరించారు,దివ్యాంగులు వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు ఉండడంతో అదనపు ఎస్పీలు రవి మనోహర చారి (శాంతిభద్రతలు), శ్రీనివాసులు నిర్వహించారు.జిల్లా నలుమూలల మిగతా 2లో..






## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

4లో

పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

### మొదటిపేజీ తరువాయి వార్తలు

## సూపర్ సిక్స్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే లడ్డూ డ్రామాలు..

దర్యాప్తులో లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని క్లీన్ చిట్ లభించిందని గుర్తు చేశారు. మాట మార్చిన చంద్రబాబుజంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ తేల్చడంతో, ఇప్పుడు చంద్రబాబు మాట మార్చి లడ్డూలో రసాయనాలు కలిశాయని, బాత్రూమ్ క్లీనర్ కెమికల్స్ వాడారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రాభవాన్ని తగ్గించడానికి, ఆయనపై బురద చల్లడానికే చంద్రబాబు ఈ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ తమ తప్పును తెలుసుకొని, ఆ వేంకటేశ్వర స్వామికి మరియు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని, హిందువుల మనోభావాలు దెబ్బతినాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో పిజిఆర్ఎస్‌కు 87 అర్జీలు

నుండి వచ్చిన ప్రజల వివిధ ఫిర్యాదులను అదనపు ఎస్పీలు స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా సూచిస్తూ, ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 87 ఫిర్యాదులు స్వీకరించబడగా, వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించడం జరిగింది. కార్యక్రమంలో సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

## చందనాలంకారంలో శ్రీ కాలబైరవ స్వామి



**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక చందన అలంకరణ మిక్కిలి వైభవంగా ఆకర్షణగా ప్రధాన అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రతినెలా జరుగు విశేషాష్టమీ నందు స్వామివారికి పాలు, పంజామృతం, పన్నీరు, ఎలనీరు, విభూది మరియు సుగంధ ద్రవ్యములతో అభిషేక అర్చనలు జరిగాయి, అభిషేక అనంతరము స్వామివారికి చందనాలంకార ప్రత్యేక ఆకర్షణ గా అలంకరించారు. పుష్పమాలలో, వడమాలలో, స్వామి వారి దేదీపముగా భక్తులు దర్శించుకున్నారు ఉభయ దారులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక అర్చనలు చేసుకొని మొక్కులు తీర్చుకొని స్వామి వారి అనుగ్రహం పొందారు. విచ్చేసిన భక్తులకు మహిళా భక్తులకు ఆలయం నిర్వాహకులు తీర్థ ప్రసాదములతో పాటు వివిధ రకములైన ప్రసాదములు ఉభయదారులు తమకు తోచిన వివిధ రకములైన ప్రసాదములు పంచారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పి.ఆర్.టి.యు ఆవిర్భావ దినోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలంలోని కె.గొల్ల పల్లె నందు సోమవారము. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె. కనకాచారి ఆధ్వర్యంలో 56వ. పి.ఆర్.టి.యు ఆవిర్భావ దినోత్సవం పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం కె.గొల్లపల్లె హెచ్.యం.కం ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత ముఖ్య అతిధిగా,తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వై.మధసూధన్ అత్మీయ అతిధిగా విచ్చేసి, కేక్ కట్ చేసినారు, అనంతరం పి.ఆర్.టి.యు.కార్యకర్తలకు శుభాకాంక్షాలు తెలిజేసినారు.ఈకార్యక్రమం రాష్ట్ర కౌన్సిలర్ జె.భాస్కర రెడ్డి,హైస్కూలు విభాగం కార్యదర్శి ఆషా,సి.పి.ఎస్. మహిళ కన్వీనర్ కె.భారతి,సుల్తాన్, ఎన్ ఆరుణ,యం,భారతి,దామోదర్ రెడ్డి,మంజుల,మంజులత, కె.అరుణ, హిమబిందు, రాజరాజేశ్వరి, అక్తర్, రాజా, రంగనాథం, రమాదేవి, చిన్నదొరై,షణ్మగం,రాకేష్ నాగభూషణం,షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది లేరు.. ర్యాలీకి వెళ్లారు



**రేణిగుంట :** రేణిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంకు విచ్చేసిన ప్రజలకు పంచాయతీ కార్మికులు లేరు ర్యాలీకి వెళ్ళారంటూ సమాధానం. పట్టణం లోని పలు ప్రాంతాల్లో వీధుల్లో చెత్తకప్పులు తొలగించాలని ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలకు పంచాయతీ కార్మిక సిబ్బంది యూనియన్ కార్యక్రమానికి ర్యాలీగా వెళ్లారని వస్తే పంపిస్తామని తెలపడంతో ప్రజలు ఒకంత అసహనం వ్యక్తం చేశారు.

# లడ్డూ వివాదంపై విష ప్రచారం ఆపాలి

### - జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే తిరుమల లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.న్యాయస్థానాల తీర్పులను గౌరవించాలిలడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసినా, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల ద్వారా నిజానిజాలు బయటకు వస్తున్నా, కావాలనే చంద్రబాబు నాయుడు అబద్ధపు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.భక్తుల మనోభావాలతో చెలగాటం గతంలో తన సొంత మనుషులనే వెన్నుపోటు పొడిచిన చరిత్ర చంద్రబాబుదని, ఇప్పుడు అదే రీతిలో సాక్షాత్తూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాల్లోకి లాగుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఫల్యాల నుండి దృష్టి మళ్ళించే ప్రయత్నం ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే ఇలాంటి వివాదాలను సృష్టిస్తున్నారని విమర్శించారు.

**ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టండి**

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కేవలం ఫ్లెక్సీల రాజకీయాలు చేస్తూ కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టడం తగదని ఆయన హితవు పలికారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నేడు ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో శ్రీనివాసులు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్.** నేడు చిత్తూరు మండల ప్రజా పరిషత్తు సాధారణ సర్వ సభ్య సమావేశము మంగళ వారం ఉదయం 10.30 గంటలకు చిత్తూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. కావున సమావేశమునకు మండల ప్రజా పరిషత్తు, చిత్తూరు సందలి అందరు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ సర్పంచులు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజను కావలసినదిగా తెలిపారు.

## భగవాన్ ధన్వంతరి ఉత్సవాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి

### సి.ఎం ను కలిసిన నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు



**కుప్పం,మేజర్ న్యూస్:** నాయీ బ్రాహ్మణ ఆరాధ్య దైవం భగవాన్ ధన్వంతరి ఉత్సవాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు కలిశారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు,టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతా రామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు, నాయీ బ్రాహ్మణ సమస్యల పై నాయీ బ్రాహ్మణ ఆరాధ్య దైవం భగవాన్ ధన్వంతరి ఉత్సవాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపలని కోరినట్లు తెలిపారు.అలాగే కొందరు శాసన సభ్యులు నాయీ బ్రాహ్మణ కులం పైన సామెతరూపంలో కించపరిచే పదాలు మాట్లాడం పైన, ఉచిత విద్యుత్ 200 యూనిట్ పైన కొన్ని కాంక్షలు పైన వివరించండం జరిగిందన్నారు. రాష్ట్ర నాయీ బ్రాహ్మణ అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుంది అని తెలిపారు. ఆలయాలో పాలకమండలి సభ్యులు గాను ఉచిత కరెంట్ 200 యూనిట్స్ ప్రకటించిన సందర్భంగా సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు... మంగళ ప్రభాకర్, ఇదర శ్రీనివాసులు, దాస్యం ప్రసాద్, భజంత్రి రామాంజనేయులు,కుప్పిలి వెంకటరావు, వంగపాటి వాసు, తరిగొప్పల హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ముమ్మారెడ్డి గుంట గ్రామ పంచాయతీ చెందిన వైసీపీ నాయకులు మట్టిపాటి చెంగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఈ మేరకు సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ముమ్మారెడ్డి గుంట గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ఒక దళిత నాయకుడిని కోల్పోవడం చాల బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ ఎల్లప్పుడు కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు చుట్టు గురవయ్య,వైసీపీ నాయకులు కన్నలి బాలాజీ,శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గర్భవతులకు వైద్య ఆరోగ్య పరీక్షలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** గర్భవతులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వినయ్ తెలిపారు. సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల రసాలు , డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వలన రక్తహీనత కలగకుండా ఉంటుందన్నారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులందరికీ బీపీ, షుగర్, గుండె పరీక్ష, బరువు, నాడీ పరీక్షలను నిర్వహించారు. అలాగే గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అమ్మణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజ, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్‌లో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం వర్చువల్ గా నిర్వహణ తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు పాల్గొన్నారు. జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్షించారు, 2026-27లో కేంద్ర ప్రాయో జిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి,రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై చర్చించనున్న సమావేశం. నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూయర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతి భద్రతల తదితర అంశంపై సీఎం సమీక్షించ్చారు, సమావేశానికి వర్చువల్ గా తిరుపతి జిల్లా నుండి జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, మండల స్థాయిలో తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆరూరులో ఉచిత మెగా వైద్య శిబిరం




**చిట్టమూరు మేజర్ న్యూస్:** కోట మండలం చెందోడుకు చెందిన ఎంవిరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చిట్టమూరు మండలం ఆరూరులో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంవి రావు ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో ఈఎన్టి డాక్టర్ కె గీత,జెకేర్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.బిపి,షుగర్ పరీక్షలను సైతం నిర్వహించారు. గూడూరు పట్టణానికి చెందిన మెడిపల్స్ రక్తనిధి కేంద్రం వారు రక్త దాతలు నుంచి రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంవిరావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి,రీచా సంస్థ పారామెడికల్ ఆఫీసర్ కే గీత, గ్రామస్తులు,విద్యార్థులు ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే నాని



**పాకాల, మేజర్‌న్యూస్ :** చంద్రగిరి నియోజక వర్గం పాకాల పంచాయతీలో నూతన ఇండోర్ స్టేడియంకు సోమవారం స్థల పరిశీలన చేశారు ఎమ్మెల్యే పులివర్తి నాని పాకాల పట్టణంకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి ఘనస్వాగతం పలికారు అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్య కర్తలు. ఇండోర్ స్టేడియంకు కావాల్సిన స్థలం మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు

# శ్రీరామ కళాశాలలో పంకి చిత్రం సందడి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీ రామా ఇంజనీరింగ్ కళాశాలలో పంకి చిత్రం బృందం సందడి చేశారు. కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమనికి ఆ చిత్రం హీరో విశ్వక్ సేన్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఆ చిత్రంలోని యమ యమా సాంగ్ విడుదల చేశారు. ఈనెల 13న రిలీజ్ అవుతున్న చిత్రాన్ని అందరూ ఆదరించాలని, ఆ చిత్రం ఎంతో అద్భుతంగా వచ్చిందని తెలియజేశారు. డైరెక్టర్ అనుదీప్ అద్భుతంగా చిత్రాన్ని మలిచారని, కుటుంబ సమేతంగా ఫంకీ చిత్రం చూడొచ్చున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి ఫంకీ చిత్రం బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం.రాముసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసిన జేబి శ్రీనివాస్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో రైడింగ్ పేరుతో విజిలెన్స్ విభాగం వ్యాపారస్థులను చేస్తున్న వేధింపులపై టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ను కలిసి తిరుపతికి చెందిన కూటమి నేత జెబి శ్రీనివాస్ ఫిర్యాదు చేసారు. తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక వ్యాపారస్థులతో కలిసి చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, విజిలెన్స్ వేధింపులపై రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. విజిలెన్స్ అధికారులు తిరుమలలో అధికారంగా వున్న తట్టలు , షాపులు పై నిత్యం రైడింగ్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, టిడిపి సానుభూతిపరులు కు సంబంధించిన షాపులు లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు నిర్వహిస్తున్నారని చైర్మన్ కు తెలిపారు. వైసిపి నాయకుల షాపుల జోలికి వెళ్లకుండా టిడిపి సానుభూతిపరులు షాపులపై ఈ దాడులు జరుగుతున్నాయి. గత ఐదేళ్లుగా యథేచ్ఛగా తిరుమలలో వైసిపి వాళ్ళు అక్రమ అనధికారికంగా తట్టలు పెట్టుకొన్న వారిపై చర్యలు తీసుకునేలా సంభందిత అధికారులకు అదేశించాలని చైర్మన్ ను జెబి శ్రీనివాస్ కోరారు.

# తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సినీ హీరో తేజ సజ్జ ,మ్యూజిక్ డైరెక్టర్ తమన్, సింగర్స్ శ్రీకృష్ణ ,సాహితి చాగంటి ,సినీనటి శ్రీలలు వేరువేరుగా తదితరులు ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయంలో రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించగా టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



# నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

– వీర్నమల గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం
– ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రామకుప్పం మండలం వీర్నమల గ్రామంలో రూ. 1.60 కోట్ల వ్యయంతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి ఎంతోకాలంగా అవసరమైన ఈ రహదారి నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయని, విద్యార్థులు, రైతులు, వ్యాపారులకు మేలు చేకూరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, ముఖ్యమంత్రి దూరదృష్టి గల పాలన వల్లే కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరిగిందని తెలిపారు. 2024కు ముందు -- 2024 తర్వాత అన్నవిధంగా కుప్పం నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయనడానికి ఈ రోడ్డు నిర్మాణమే నిదర్శనమని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు కుప్పం నియోజకవర్గంలో చేపట్టనున్నట్లు తెలిపారు. భూమి పూజ అనంతరం గ్రామస్తులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కుప్పం అభివృద్ధి ప్రదాతగా ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో నైపుణ్యత అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఎన్ఈపి 2020 ఉన్నత విద్యలో పాఠ్య ప్రణాళికలలో అధ్యాపకుల మరింత నైపుణ్యం అవసరమని, మారుతున్న కాలానికి తగిన విధంగా అధ్యాపకులకు మరింత శిక్షణ అవసరమని ప్రొఫెసర్ సి.వాణి పేర్కొన్నారు. మహిళా వర్సిటీలోని పీఎం ఉష కార్యక్రమం కింద నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్-మల్టిపుల్ ఎంట్రీ మల్టిపుల్ ఎగ్జిట్" అనే అంశంపై ఒక రోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఎఫ్డిపిను ప్రొ.పి.వెంకట కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గాంధిగ్రామ్ గ్రామీణ సంస్థకు చెందిన కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.కలావతి "భారతీయ విద్యలో నూతన మార్పు" అనే అంశంపై ఉపన్యాసం చేశారు. వినూత్న విద్యా విధానాలు, విద్యా సంస్కరణలను తెలియజేశారు. ఐక్యూఏసీ డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ పి యు మహాలింగం ఎన్ఈపి --2020 కు అనుగుణంగా నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ బహుశాఖ విద్యా విధానాలపై విశదీకరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అండర్‌గ్రాడ్యుయేట్ పాఠ్య నిర్మాణం, సెమిస్టర్ వారీ ప్రణాళికలు, అలాగే పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల పాఠ్య నమూనాలపై చర్చించారు. విద్యా మార్గాలు క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ విధానాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.వి.ముత్తు లక్ష్మి డా.జి.సుభాషిణి, అన్ని విభాగాధిపతులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడానికే మీ ముందుకు వస్తున్నా : ఎమ్మెల్యే నాని



**పాకాల. మేజర్ న్యూస్:** మండలంలోని సామిరెడ్డి పల్లి పంచాయతీ, తోటపల్లి గ్రామంలో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో స్పందించి ఎమ్మెల్యే 12 లక్షల జడ్పీ నిధులతో మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,సమస్య తెలిసిన రోజు నుంచి రోజుల వ్యవధిలోనే మురుగు కాలువలు వేసి పరిష్కరించారు

# ఈపీఎఫ్ఓ సేవలకు ఎలాంటి నగదు చెల్లించకండి

– ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ సతీష్ కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఈపీఎఫ్ఓ సేవలకు సంబంధించి కొంతమంది బ్రోకర్లు సేవలను అందిస్తామని డబ్బులు అడుగుతున్నట్లు శ్రమ దృష్టికి రావడం జరిగిందని ఈ సేవలకు సంబంధించి ఎలాంటి డబ్బులు అందించవలసిన అవసరం లేదని ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ 2 సతీష్ కుమార్ బిటి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏపీ లో సంబంధిత సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని ఈ సేవలకు సంబంధించి ఎలాంటి నగదు అడగడం లేదని అయితే కొంతమంది మధ్యవర్తులు మరణ క్లైములు అలాగే జాయింట్ డిక్లరేషన్ తో పాటు డీఎస్సీ సిగ్నేచర్ ప్రాసెసింగ్, పి ఓ హెచ్ డబ్ల్యు అప్లికేషన్స్ ఇతర సేవలకు సంబంధించి వాటిని పరిష్కారం చేస్తామని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని దయచేసి ప్రతి ఒక్కరు గమనించాలని ఆ సేవలకు డబ్బులు ఇవ్వరాదని ఆ సేవలు అవసరమైన వారు ఈ పీ ఎఫ్ ఓ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉచితంగా లబ్ధిదారులకు అందిస్తుండడం జరుగుతోందని అన్నారు లబ్ధిదారులు మధ్యవర్తుల మాయలో పడి తమ నగదును నష్టం చేసుకోకూడదని ఈ సందర్భంగా కమిషనర్ సతీష్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈపీఎఫ్ఓ సేవలకు సంబంధించి మధ్యవర్తులు ఎవరైనా డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిన అడిగిన తక్షణం తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే ఈ సేవలపై ఎవరికైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించి పరిష్కరించుకోవచ్చునని కూడా కమిషనర్ పేర్కొన్నారు.

# లడ్డు వివాదంపై విశ్వ హిందూ పరిషత్, బీజేపీ మౌనం వీడాలి

– ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డు వివాదం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని, ఈ విషయంలో విశ్వ హిందూ పరిషత్ భారతీయ జనతా పార్టీ ఎందుకు స్పందించడం లేదని ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ హిందువుల ఆరాధ్య దైవంవేంకటేశ్వర స్వామి కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన దేవుడు కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది హిందువుల నమ్మకమని ఆయన గుర్తు చేశారు.





# లడ్డూపై కూటమి నేతలది అంతా దుష్ప్రచారమే

– నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక ఫైర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా లడ్డూ వివాదాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే..నాయుడుపేటలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, లడ్డూలో జంతువుల కొవ్వు కానీ, రసాయనాలు కానీ కలవలేదని స్వయంగా దర్యాప్తు సంస్థల నివేదికలు చెబుతున్నా, కూటమి నాయకులు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలందరికీ నిజానిజాలు తెలుసని, అయినా ప్రభుత్వం పదే పదే అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

# అన్నమయ్య, చిత్తూరు జిల్లాలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ

**వందలాది కోళ్లు మృత్యువాత**

**కోళ్ల నుండి మనుషులకు సంక్రమిస్తుందన్న భయం**

**ప్రజలు భయపడవలసిన పనిలేదంటున్న పశుసంవర్ధక శాఖ**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సుమారు ఆరుసంవత్సరాల క్రితం కరోనామహమ్మారి నుండి ప్రజలు కోలుకుంటున్న నేపథ్యంలో పక్షుల నుండి పక్షులకు సంక్రమించే బర్డ్‌ఫ్లూ మనుషులను సైతం వెంటాడుతోందన్న భయం ప్రజలను పట్టిపీడిస్తోంది. గత మూడురోజుల నుండి అన్నమయ్య జిల్లా సదుం మండలం, చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలాల్లో పౌల్ట్రీ ఫారాలలో వేలాది కోళ్లు మృత్యువాత పడడంతో రెండు జిల్లాల్లో కలకలం రేగింది. దీంతో ప్రజలు సైతం భయాందోళనలకు గురవుతున్నారు. కరోనా రక్కసి వైరస్ వ్యాప్తి పరహాలో బర్డ్ ఫ్లూ కూడా వైరస్ ద్వారానే వ్యాప్తి చెందుతుందన్న భావం ప్రజల్లో నాటుకుపోయింది. బర్డ్ ఫ్లూ కారణంగా జిల్లాలో వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో కోళ్ళ మాంసాన్ని తిన్న వ్యక్తులు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందుతుందన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సదుం మండలంలో కోళ్లు మృత్యువాత పడడంతో పశుసంవర్ధకశాఖ స్పందించి శాంపుల్స్‌ను భోపాల్‌కు పంపడంతో బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయింది. కాగా మృతి చెందిన కోళ్లను ముందు జాగ్రత్తగా గోతిలోపూడ్చి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. కానీ బర్డ్ ఫ్లూ పక్షుల నుండి పక్షులకు మాత్రమే సంక్రమిస్తుందని జిల్లాకలెక్టర్, పశుసంవర్ధక శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. అయినప్పటికీ భయం ప్రజలను వెంటాడుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా రెండు జిల్లాల్లో కోడి మాంసాన్ని తినడానికి ప్రజలు అయిష్టతను చూపుతున్నట్లు దుకాణదారులు వెల్లడిస్తున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ ధరలు సైతం పడిపోయే పరిస్థితులు ఉన్నాయని చికెన్ సెంటర్ యజమానులు బాహాటంగా తెలియజేస్తున్నారు.



**ప్రజలు భయపడవలసిన పనిలేదు**

**ఉమామహేశ్వరి జెడి పశుసంవర్ధక శాఖ**

చిత్తూరు జిల్లాలోని కార్వేటి నగరం మండలంలో పౌల్ట్రీ ఫార్మ్ వద్ద చనిపోయిన కోళ్ళ శాంపిల్లను భోపాల్‌కు పంపామనిజిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఉమామహేశ్వరి తెలిపారు. పౌల్ట్రీఫార్మ్‌లో చనిపోయిన కోళ్లు బర్డ్‌ఫ్లూ వ్యాధిలక్షణాలతో చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. పౌల్ట్రీ యాజ మాన్యులు బయట వ్యక్తులను పౌల్ట్రీఫార్మ్‌లోకి అనుమతించరాదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అసాధారణంగా కోళ్ళ చనిపోయినా, శ్వాసకోశ వ్యాధులకు గురైనసమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. బర్డ్‌ఫ్లూ కారణంగా ప్రజలు భయపడవలసిన పనిలేదని, పక్షి నుండి పక్షులకు మాత్రమే సంక్రమిస్తుందని ప్రజలు భయాందోళన వీడాలన్నారు. చికెన్‌ను 70 డిగ్రీలకు పైగా బాయిల్ చేసి వండుకుని తినాలన్నారు.

# అద్వితీయం సహస్రాబ్ది ఉత్సవ నృత్యోత్సవం





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రథమ అఖిల భారతీయ సంస్కృత విద్యార్థుల సాంస్కృతిక యువ మహోత్సవంలో భాగంగా మహాకవి అభినవ గుప్త సహస్రాబ్ది ఉత్సవాలలో సోమవారం ప్రదర్శించిన నృత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా ప్రత్యేక నృత్య ప్రదర్శనలో నాట్యశాస్త్రంలో పద్మం ఈ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం తన నృత్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో నాట్య శాస్త్రంలో వర్ణించిన విశేషాలను అనుసరిస్తూ చక్కటి భారతీయ సాంప్రదాయ నృత్యాన్ని ఆయన ప్రదర్శించారు. భగవద్గీత విశేషాలను నృత్యం మాధ్యమంలో ప్రదర్శిస్తూ చక్కగా వివరించారు. నృత్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసినట్లయితే గొప్ప నృత్య కళాకారులుగా తయారవుతారని, విద్యార్థులందరూ సంస్కృత నాట్యశాస్త్రంలో నృత్యానికి సంబంధించిన ప్రతి అంశాన్ని చాలా చక్కగా వర్ణించారని, ప్రత్యేక శ్రద్ధతో అధ్యయనం చేయాలన్నారు. విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి పద్మభూషణ్ డా.పద్మసుబ్రహ్మణ్యంను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృత అధ్యాపనంతో పాటు విద్యార్థుల్లో కళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సాంస్కృతిక యువ మహోత్సవం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో సంగీతం, వాద్యం, భరతనాట్యం మూడు విభాగాల్లో కోర్సులు విద్యార్థులకు పెర్ఫార్మెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా బోధిస్తున్నామని తెలిపారు. డా.పద్మ సుబ్రహ్మణ్యంకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య విభాగ అధ్యాపకురాలు డా.లీనా చంద్ర, డా.ధర్మదాసన్ సితార, అధ్యాపకులు డా.హన్స ప్రభాకర్ రవిదాస్, భరతనాట్య అధ్యాపకులు డా.ఆదర్శ్ ఎం.ఏ,జ్యోతిష్యులు బాగా అధ్యాపకులు డా.నారాయణ నంబూదిరి, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, విశ్వవిద్యాలయ కల్చరల్ కోఆర్డినేటర్ ప్రొ.నారాయణ, సాహిత్య విభాగ ఆచార్యులు ప్రొ.శంకర్ నారాయణ, ఐజీఎన్‌సీఏ తిరుపతి రీజినల్ డైరెక్టర్ డా.కె.టి.రాఘవన్, 13 యూనివర్సిటీల నుండి 120 మంది కళాకారుల, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సమాజంలోని సమస్యలను వెలికితీస్తూ, ప్రజాపక్షాన నిలబడటంలో నేటి దినపత్రిక'సూర్య' దినపత్రిక తనదైన ముద్ర వేసుకుందనిపత్రికా రంగంలో సూర్య తెలుగు దినపత్రిక మరింత రాణించాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతులమీదుగా 'సూర్య'దినపత్రిక 2026నూతనసంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి మండల వైసీపీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్లు కావేరిపాకం అశోక్‌కుమార్, షేక్ షబ్బీర్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**వీర్నమలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ**

**36 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరిక**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం వీర్నమల గ్రామంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నంలు విచ్చేశారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. అదేవిధంగా వీర్నమల గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు వైఎస్సార్‌సీపీ పార్టీని వీడి, 36కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆత్మీయస్వాగతం పలికి, పార్టీ బలోపేతం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో కలిసి పనిచేయాలని నాయకులు సూచించారు. వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## వందల సంఖ్యలో నాటు కోళ్లు మృత్యువాత

**పల్లెల్లో వైరస్ పంజాపై కలకలం..?**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో కొన్ని రోజులుగా వందలాది నాటుకోళ్లు అంతుచిక్కని రీతిలో మృతి చెందడంతో ప్రజలు తీవ్రఆందోళనకు గురవుతున్నారు. వైరస్ భారీన పడి కోళ్లు మృతి చెందుతున్నాయని మండలంలో కలకలం రేగుతోంది.దీవరాల్లోకి వెళితే కొన్ని గ్రామాల్లో గత వారంగా కోళ్లు భారీసంఖ్యలో చనిపోతున్నాయి.ఇప్పటికే పక్క జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలంతో కోళ్లు మృత్యువాత పడడం,ఆ నేపథ్యంలో మండలంలో వందలాది నాటుకోళ్లు మృతి చెందడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. వందల సంఖ్యలో వరుసగా కోళ్లు మృత్యువాత పడడం రైతుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.గత నెల రోజుల క్రితం పొదుపు గ్రూపు మహిళలకు 100యూనిట్ల పెరటికోళ్లను అధికారులు పంపిణీ చేశారు. మండలంలోని తిమ్మారెడ్డివాగులో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పాశం సునీల్‌కుమార్ చేతులు మీదుగా మహిళలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ద్వాక్రా మహిళలు ఆర్థిక స్వాలంబనకు పెరటికోళ్లు ఆసరాగా ఉంటాయనుకుంటే వాటిలో 60శాతంకు పైగాఇప్పటికే మృతి చెందినట్లు పలువురు బాధితులు వాపోయారు. యూనిట్ రూ.3100 చొప్పున ఒక్కొక్కరికి 11 కోళ్లను పంపిణీ చేయగా రెండు



కోళ్లు మినహా మిగతా 9కోళ్లు ఇప్పటికే మృత్యువాత పడినట్లు తెలిపారు. పెరటికోళ్లు కాకుండా మండలంలోని ఆయా గ్రామాల్లో సన్న, చిన్న కారు కుటుంబాలు ఆర్థిక అవసరాల కోసం నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టి ఉన్నారు. ప్రస్తుతం అవి కూడా మృతి చెందడంతో బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా కోళ్లకు గొంతు కింద వాపుతో, ఆహారం, నీరు తీసుకోకపోవడంతో మృతి చెందుతున్నట్లు కొందరు తెలిపారు. మండలంలోని కోళ్లమాంసం దుకాణదారులు చిత్తూరు, తిరుపతి నుండి కోళ్లను దిగుమతి చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న బర్డ్ ఫ్లూ కలకలంతో కలవరపడుతున్నారు. నాటుకోళ్ళ,పెరటి కోళ్ల పెద్ద ఎత్తున ఆయా గ్రామాల్లో మృతి చెందడం మండలంలో చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారులు స్పందించి ప్రజారోగ్యాన్ని సైతం దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను ఆవిష్కరణ

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న**

**ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావులతో కలసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గుంటూరు రవి కుమార్, డీఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్‌బాబు, మధుసూదన్ పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)



ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టేసాయి పాలకమండలి సభ్యులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు రూ.6కోట్లతో వైభవంగా నిర్వ హిస్తున్నట్లు ఎమ్మెల్యే,ఈవో తెలిపారు. శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సుందరమయంగా ముస్తాబౌ తుంది. ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభ మయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వయంగా ఆలయ అధికారులకు సూచనలు ఇస్తూ ఇఓ టి.బాపి రెడ్డి గత ఏడాది చేసిన పనులు అనుభవం ఉండటంతో ఇంజనీరింగ్ అధికారులను పరుగులు తీయిస్తున్నారు. దర్శనంనకు ఇచ్చేస్తే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా క్యూలైన్లు ఏర్పాటు, బస సదుపా యాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాలు ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో వ్యర్థాలను తొలగించి ఆధునికరించి భక్తులకు స్నానాలు, ఈ ఏడాది పనుల్లో వేగంతో పాటు నాణ్యతపై దృష్టి పెట్టారు.ఆలయంతోపాటు స్వామి వారి సేవలకు వినియో గించే వాహనాలను ఇప్పటికే శుద్ధి చేశారు. ఆ క్రమంలో రంగులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. ఇక ఇంజనీరింగ్ విభాగం అధికారులు రథాలు, పనులు పూర్తి చేస్తున్నారు. బందోబస్తుకు సంబంధించి పోలీస్ అధికారులతో ఆలయ అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

**కైలాస నాధుని సన్నిధిలో రంగవల్లులు...** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్స వాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. ఆలయం అంతా రంగురంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. తేరువిధి బజారువీధులను విద్యుత్ కాంతులతో జిగేల్ మంటుంది. మరోవైపు శ్రీకాళహస్తి లో ప్రవేశించే ద్వారాలలో కూడా సుందరమైన విద్యుత్ లైటింగ్ లను అమర్చడంతో ఆ ప్రాంతం ఆకర్షిణిమయంగా మారింది. ఊరంతా పండగ అన్నట్లు మారింది. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించు కుంటూ శివరాత్రిని బ్రహ్మాండంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు.

**క్యూలైన్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి...** మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులు దేశంలోని వివిధ రాష్ట్రాలు నుండి వివిధ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో వస్తారని సమాచారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడంతో పాటు క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు నీటి వసతితో పాటు సజావుగా దర్శనం ఏర్పాట్లను చేస్తున్నారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి...** మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలుల్లో అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్న సమాచారంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం అధికారులు శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.

**ప్రముఖులకు ఆహ్వానం...** మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర మంత్రు లు వంగలపూడి అనిత పార్థసారథి, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, డోల బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, సవిత, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి తదితర ప్రముఖులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి, ఈవో టి. బాపిరెడ్డి, పాలకమండలి సభ్యులు దేవస్థానం అధికారులు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేసి శివరాత్రికి రావాలని కోరారు.

# క్రీడలతో మానసిక, పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

**ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీల ప్రారంభం**

**టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం లక్షలాది భక్తులకు నిత్యం విశేషసేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఎదుర్కొనే మానసిక పనిఒత్తిడులను క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్యచౌదరి తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఈఓ, ఉద్యోగులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉన్నతాధి కారులతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకుంటే ఒత్తిళ్లను అధిగమించడం తో పాటు మరింత ఉత్సాహంతో, బాధ్యతతో విధులు నిర్వ ర్తించగలరని తెలిపారు. క్రీడలు జీవితం యొక్క భాగమైతే శారీరక ఆరో గ్యంతో పాటు ఉల్లాసం, సమయపాలన, ప్రణాళికా దృక్పథం, సాను



కూల ఆలోచన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, కార్యనిర్వ హణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణ సామర్థ్యం అందరిని కలుపుకుని ముందుకు సాగే తత్వం అలవడతాయని చెప్పారు. మన ఆలోచనలకు అనుగుణం గానే మన ప్రవర్తన ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్ట్యా 1977 సంవత్సరం నుంచి ప్రతిఏడాది ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తు న్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదనపు ఈఓ వాలీబాల్ మ్యాచ్‌తో క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించ డంతో పాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర అంశాలు ఉన్నాయి. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పీఆర్వో కుమారి నీలిమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎ.ఆనంద రాజు, డిప్యూటీ ఈఓలు, వీఆర్. శాంతి, సెల్వం,రాజేంద్ర కుమార్, సీపీఆర్వో డా. టి.రవి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# గూడూరు రూరల్ సిఐను కలిసిన రైతు సంఘం అధ్యక్షులు

**కోట, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ సీ.ఐ కిషోర్ బాబు,కోటఎస్సై పవన్ కుమార్‌లను టిడిపి కోట మండల రైతు సంఘం అధ్యక్షులు మార్గం రెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. మారం రెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు తిమ్మనాయుడు పాలెం మాజీ సర్పంచ్ మర్రినాగభూషణం. సీఐ కిషోర్ బాబుతో మాట్లాడుతూ కోట మండలంలోని శాంతి భద్రతలు, ప్రజాసమస్యలు, ముఖ్యంగా యువత లో అవగాహనా గురించిన అంశాలపై తెలియజేశారు. ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరాలనే దిశగా, ప్రజలు పోలీస్ శాఖ వారు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సీఐని కోరడం జరిగినది. ప్రజలు కూడా పోలీసు వారికి సహక రించాలని ఆయన తెలియజేశారు.



# వైసీపీ నుంచి టీడీపీలో చేరడంతో చాలా సంతోషంగా ఉంది... ఎమ్మెల్యే






**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరడంతో ఎంతో సంతోషంగా ఉత్సాహంగా పండగలగా ఉందని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పలువురు వైసీపీ నుంచి టిడిపిలో చేరి టిడిపి కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పాత, కొత్త లేకుండా కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ రానున్న సంస్థ గత ఎన్నికల్లో మండల కేంద్రంలో పసుపు జెండా ఎగరాలని ఆదేశించారు, తేకాకుండా 19 పంచాయతీలలో సర్పంచులు టిడిపి కైవసం చేసుకోవాలని సూచించారు, మండలంలోని 11 సెగ్మెంట్లను టిడిపి అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాయకులు మీద ఉందని ఇప్పటి నుంచే పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తమ రెడ్డి, మాజీ కన్వీనర్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఏఎంసి చైర్‌పర్సన్ మర్రి ప్రమీల, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, శివ కోటారెడ్డి, కోట శ్రీనివాసులు, నంద గోపాల్ రెడ్డి, కల్లూరు హరీష్ బాబు నాయుడు, దువ్వూరుజనార్దన్ రెడ్డి, ద్వారకనాద్‌రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, వేము దినకర్ బాబు, ఏం బేటి పోలయ్య, కుంచం దయాకర్, చిరంజీవి అమ్మ, సునీత, తీపలపూడి రమణయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైసిపి నుంచి టీడీపీలో చేరిక...** మండలంలోని దుగరాజపట్నం పంచాయతీ సెగ్మెంట్ ఎంపీటీసీ సన్నారెడ్డి శైలజ రెడ్డి, దుగరాజ పట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ వైలంగారి శ్రావణి, నాయకులు సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి నేతృ త్వంలో 300మంది కార్యకర్తలతో, పూడి మహేంద్ర 200మంది మత్స్యకారు లతో, కొత్తపాలెం గ్రామానికి చెందిన దువ్వూరు జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలతో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. సీనియర్ నాయకుడు చంద్రభూషణ్ రెడ్డి అనుసరులుతో బాణ సంచాలతో తప్పెట్లు తాళాలతో మారు మోగించారు. వచ్చిన నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే సాధారణంగా పార్టీలో చేర్చుకున్నారు.

## విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన

**ఐరాల, మేజర్‌న్యూస్ :** మండలం లోని కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్న కాణిపాకం ఎంపీపీ స్కూల్ నందు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా క్షయ, కుష్టు నివారణ అధికారి అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ శరీరం లోని మైక్రోబ్యాక్టీరియం లేప్రే కణాలను



నాశనం చేయడం ద్వారా కుష్టు వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చు అని అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ వెంకట ప్రసాద్ గారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, పొడలు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్య అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మోహన్, ఫిజియోథెరపిస్ట్ జాన్, డిపిఎమ్ఓ కాణిక్ రాజ్, పిహెచ్ఎన్ వేదవతి, హెల్త్ సూపర్వైజర్ మనోహర్,కాణిపాకం ఏ ఎన్ ఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో వేగం పెంచాలి

**– ఎంపీపీ హరిప్రసాద్ చౌదరి**



**గుడిపాల, మేజర్ న్యూస్:** ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. మండల ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని గుడిపాల ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పాటు మండల వ్యవసాయ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్ హౌసింగ్ శాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూర్తి సహకారం అందిస్తున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని ఎంపీపీ హరిప్రసాద్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలలో నింద్ర భవిత కేంద్రం విద్యార్థులు

**నగరి, మేజర్ న్యూస్:** జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న ప్రత్యేక ప్రతిభావంతులకు విద్యాశాఖ మరియు సమగ్రశిక్ష సంయుక్తంగా చేపట్టిన రెండు రోజులు ఆర్ట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు చిత్తూరు లోని జ్యోతిరావు పూలే భవనం నందు ప్రారంభించ బడ్డాయి. నింద్ర ప్రాథమిక పాఠశాల



నందు గల భవిత కేంద్రం విద్యార్థులు సత్తా చాటారు. వైకల్యం శరీరానికి మాత్రమే మనకు కాదని కృషి , పట్టుదల దల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని భవిత కేంద్రం విద్యార్థులు నిరూపించుకున్నారు. ఇంతలా వారిని వెన్నుతట్టి ప్రోత్సహించిన శిక్షకులను అభినందించారు. పిచ్చాటూరు జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి . సుజిత మానసిక వైకల్యం, అత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కే .ప్రీతిక మానసిక వైకల్యం వీళ్ళిద్దరికి ఆర్ట్, సాంస్కృతిక పోటీలలో జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వెంకటరమణ, జిల్లా సహిత విద్యా కో ఆర్డినేటర్ మధు చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మెమెంటో, ప్రశంసా పత్రాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు వసుమతి దేవి, శ్రీధర్ రాజు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరంధామయ్య అభినందించారు. విద్యార్థులను ఆర్ట్, సాంస్కృతిక కార్యక్రమాలో రాణించేందుకు కృషి చేసిన సహిత ఉపాధ్యాయులు వెంకటేశులు, వాసు లను పలువురు అభినందించారు., పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి



విశేష పూజలు చేశారు.సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి పాలాభిషేకం తో పాటు భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉన్నత విద్య భవిష్యత్తుపై ప్రభావం చూపే బిల్లుపై సమగ్ర చర్చ అవసరం

### : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, రెవెన్యూ , మేజర్‌న్యూస్:** జాతీయ విద్యా విధానం అమలు కోసం తీసుకువచ్చిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు–2025పై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి పార్లమెంట్‌లో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ బిల్లు ద్వారా ప్రతిపాదించిన కొత్త నియంత్రణ వ్యవస్థ జాతీయ విద్యా విధానం లక్ష్యాలను ఎలా సాధిస్తుందో తెలుపాలని కోరారు. విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను ఈ వ్యవస్థలోకి తీసుకువచ్చే స్పష్టమైన ప్రణాళిక ఏమిటి, విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తి తోపాటు విద్యాసంస్థల్లోని అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ప్రభుత్వ లేదా సంస్థాగత ఒత్తిళ్లు లేకుండా స్వతంత్రంగా బోధన, పరిశోధన, ఆలోచనల వ్యక్తీకరణ చేయగలిగే అకడమిక్ ఫ్రీడం కాపాడేందుకు, విద్యా ప్రమాణాలను రక్షించేందుకు ఎలాంటి భద్రతా హామీలు ఉన్నాయో వెల్లడించాలని ఎంపీ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకంట మజుందార్ ఇచ్చిన సమాధానంలో బిల్లు ఉద్దేశ్యాలను మాత్రమే ప్రస్తావించి, వాస్తవ అమలు విధానం, దశలవారీ కాలపట్టిక, స్పష్టమైన భద్రతా చర్యలపై ఎలాంటి వివరాలు తెలుపలేదు. వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ అనే కొత్త సంస్థ ద్వారా ఉన్నత విద్యా సంస్థలకు స్వయం పాలన కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అది ఎలా అమలవుతుందో, అందులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటో, అకాడమిక్ ఫ్రీడం చట్టబద్ధ రక్షణ ఉంటుందా అనే కీలక అంశాలపై స్పష్టత లేదన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు రెండు సభల సంయుక్త కమిటీకి పంపించబడిన నేపథ్యంలో, ఉన్నత విద్యా వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే ఈ చట్టంపై సమగ్ర చర్చ, పారదర్శకత, స్పష్టమైన హామీలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి, విద్యా నాణ్యత, అకడమిక్ ఫ్రీడంను కాపాడే విధంగా ఈ బిల్లులో తగిన సవరణలు చేయాల్సిన అవసరం ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పష్టం చేశారు.

## శ్రీశైలంకు ఉచిత బస్సు యాత్ర

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నందు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దైవదర్శనానికి ఉచితంగా బస్సు యాత్ర ఏర్పాటు చేయడం జరిగిందని తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ తెలిపారు. ఇందులో భాగంగా గంట ఊరు నందు తిరుపతి గంగమ్మ దేవస్థానం వద్ద నుండి సోమవారం మధ్యాహ్నం 50 మంది మహిళలతో ఉచిత తీర్థయాత్రలకు వారిని పంపడం జరిగిందన్నారు. ఇందులో వారు వెళ్లే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన యాగంటి, మహానంది, బ్రహ్మంగారి మఠం, శ్రీశైలం, జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం జరుగుతుంది. ఈ యాత్ర మూడు రోజులు ఉంటుందని తెలిపారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇందులో వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి చపాతి వంటి ఆహార పదార్థాలు ఏర్పాటు చేశారు. ఇలా ఎవరైనా మహిళలు వచ్చి గంగమ్మ గుడి చైర్మన్ మురుగన్ ను కలసి అడిగితే వారికి ఉచితంగా బస్సు సౌకర్యాలు



ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇటీవల ఓం శక్తి మాలలు ధరించిన మహిళలకు కూడా ఎన్నో బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు గంగమ్మ గుడి వద్ద నిరంతరం చేపడుతుంటారు. పౌర్ణమి రోజుల్లో అభిషేకాలు, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడం తోపాటు రాత్రిపూట ఐదువేల మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేయడం ఆనవాయితీ ఇలా ఎన్నో కార్యక్రమాలు ఆయన నిర్వహిస్తుంటారు. గంగమ్మ గుడి వద్ద నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు.



## స్కీం వర్కర్లను.. వర్కర్లుగా గుర్తించాలి.. వేతనాలు పెంచాలి

**– డిప్యూటీ డిఎంహెచ్ఓ కి వినతి**

**– సమావేశంలో సిఐటియు నాయకులు డిమాండ్**

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పరిధిలో గుడిపల్లి,మల్లానూర్ కంగుంది పీహెచ్ సిల్లో ఆశాలపై వేధింపులు మానుకోవాలని సోమవారం కుప్పం ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు ఆశా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా, యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలతో పాటు ఇతర కార్మికులు ఉద్యోగులు రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలపై 12న జరిగే సమ్మెలో ఆశాలు, అంగనవాడి, వివోఏ మధ్యాహ్న భోజనం ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు మున్సిపల్ కార్మికులు హాస్పిటల్ వర్కర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గుడిపల్లి మల్లానూర్ ,కంగుంది పిహెచ్ సిలో ఆశా వర్కర్లను ఏఎన్ఎంలు సూపర్వైజర్ మెడికల్ ఆఫీసర్లు రకరకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వాటిని మానుకోవాలని డిమాండ్ చేశారు.ఆశ వాళ్ళు మాట్లాడుతూ ఆశా డే సందర్భంగా మినిట్స్ లో కనీసం ఆశా కార్మికుల ప్రస్తావనే ఉండదని తెలిపారు. ఈ సమస్యలు ఇప్పటికైనా పరిష్కారం చేయకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా వీటిపై దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆశ యూనియన్ నాయకులు మంగమ్మ, నారాయణమ్మ, జ్యోతి, సంగీత, లక్ష్మి లతోపాటు ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించండి

**–ఎస్పీడిసిఎల్ సిజిఎంకు ఏపీఇసిఇఎ విజ్ఞప్తి**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావడానికి మీ వంతు సహకారం అందించాలని ఎస్పీడీసీఎల్ సిజిఎం (హెచ్ఆర్డి) చంద్రశేఖర రావును ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఈసీఈఏ జి –3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద్యం సుధాకర్ కోరారు.ఇటీవలే ఎస్పీడీసీఎల్ సిజిఎం (హెచ్ఆర్డి) గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రావును సోమవారం ఆయన చాంబర్ నందు అసోసియేషన్ నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏపీ ఈసీఈఏ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయనకు అధికారికంగా అందజేశారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై సీజీఎంకు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ..సర్వీస్ ఇన్సెంటివ్స్ మంజూరు,ప్రతినెల 1వ తేదీన జీతాల చెల్లింపు,ఈఎస్ఐ,స్మార్ట్ కార్డుల తక్షణ జారీ,సబ్ స్టేషన్లు అలాగే కార్యాలయాలలో వాచ్మెన్ తక్కువ సంఖ్యలో ఉండడం కారణంగా జరుగుతున్న ప్రమాదాలను, అదేవిధంగా విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని సిజిఎంకు విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన సీజీఎం..తప్పకుండా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి.హేమకుమార్, గుణశేఖర్,తిరుపతి జిల్లా అధ్యక్షుడు గోదేశం వెంకటరత్నం,నగర అధ్యక్షుడు మూర్తి,చిత్తూరు జిల్లా అధ్యక్షుడు మనీష్ కుమార్,కుప్పం అధ్యక్షులు రజిని,జిల్లా నాయకులు ఆనంద్ బాబు,చంద్ర,వెంకట సుబ్బరాజు, జనార్ధన్,వర్మ, మణికంఠ,జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటిషన్ కోర్సుపై ఉచిత శిక్షణ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీలోని అధ్యయన కేంద్రం ప్రాజెక్టు ఆధ్వర్యంలో 15 రోజులు పాటు మహిళలకు నిర్వహించే ఉచిత బ్యూటిషన్ శిక్షణ కోర్స్ కార్యక్రమాన్ని సోమవారం వెంకటపతి నగర్‌లో డాక్టర్ టి. చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలు ఈ శిక్షణ ద్వారా ఉచితంగా నేర్చుకోవచ్చున్నారు. తక్కువ సమయంలోనే బ్యూటీషియన్‌గా ఎదగడానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. ఫేషియల్సు, ఐబ్రోస్, హెయిర్ స్టైలింగ్, హెయిర్ కేర్ టెక్నిక్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన మెటీరియల్స్ ఉచితంగా శిక్షణ కాలంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు నిరోష, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం. ఇంద్రాణి మహిళలు పాల్గొన్నారు.




# గర్భిణులకు పోషకాహారం పంపిణీ

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక పిహెచ్‌సిలో మహతి ఫౌండేషన్ వారి సహకారంతో ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభియాన్ సందర్భంగా గర్భిణీ స్త్రీ లకు పోషక ఆహారం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈకార్యక్రమం లో డా విజయ్ చందర్ డాక్టర్ శాలిని మాట్లాడుతూ గర్భవతులు సకాలంలో ప్రతినెల రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు సకాలంలో చేసుకోవాలని ,పోషకాహారంతీసుకోవాలని, ప్రమాద లక్షణములు గల గర్భవతులకు ప్రత్యేక సేవలు గురించి రక్తహీనత నివారణ ప్రభుత్వాసుపత్రుల కాన్పులు చేసుకోవాలని మరియు తల్లి పాలు ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ ప్రతినిధి శాంతమ్మ మాట్లాడుతూ స్త్రీ గర్భిణీగా ఉన్నప్పుడు పౌష్టికమైన ఆహారం తీసికోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగాఉంటారని అందువలనే మహతి ఫౌండేషన్ ప్రతినెలా పౌష్టిక ఆహారం అందించడం జరుగుతోందని తెలిపారు ఇ కార్యక్రమం లో మహతి ఫౌండేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మాజీ కార్యవర్గ కార్యదర్శి, పెనుమూరు మండల ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు 61వ జన్మదిన వేడుకలను టీడీపీ పార్లమెంట్ కార్యాలయ కార్య దర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరు టీడీపీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి, సాలువా కప్పి పూలమాల వేసి జన్మదిన శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆర్థికంగా..పార్టీ పరంగా కృషి చేశారని, గతంలో ఎంపీపీగా మండలంలో అనేక అభివృద్ధి పథకాలకు కృషి చేశారన్నారు. పార్టీ కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అరుణ, రాము చౌదరి, జోష్ణ, మది పట్ల నాగేశ్వర్, పెనుమూరు సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, చౌదరి, మనోహర్, యువరాజులునాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, యనమందల బాబునాయుడు, ప్రతాప్, వాసు నాయుడు, చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి ధరణి ప్రకాష్, హరీష్, యువరాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ మండలంలో సిసి రోడ్లకు భూమి పూజ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీలో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హాయంలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్నామని తెలియజేశారు. పంచాయతీ పరిధిలో ఒక కోటి 50 లక్షలు రూపాయలతో నూతన సీసీ రోడ్డుకు ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా చిగురువాడ గ్రామపంచాయతీలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

కోట, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎన్‌సిఆర్ నగర్ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ భూమి పూజలు చేశారు. ఇటీవల జరిగిన కోట మండ లంలోని ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమ స్యలను ఎమ్మెల్యే డా.పాశిం సునీల్‌కుమార్ పరిష్కరిం చారు. అందులో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం పూజలు చేశారు. దీంతో ఎన్‌సిఆర్ నగర్ స్థానికులు ప్రజలు ఎమ్మెల్యేకి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడు తూ మనఊరి కోసం దేనికైనా సిద్ధం"అని ప్రజలు కోసం పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,త్వరలో మిగతా రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని,కోట పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా" పనిచేస్తామని ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని షేక్ జలీల్ అహ్మద్ తెలిపారు. ఎంపీటీసీ షేక్ శంషుద్దీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే మన కూటమి ప్రభుత్వము లక్ష్యం అని తెలియజేశారు.



# వాకాడులో 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం

**వాకాడు, మేజర్ న్యూస్:** రైతులకు, ఆక్వా రైతులకు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరాను గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ప్రత్యేక ఆక్వా పీడర్ ను ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రంలోని వాకాడు 33 బార్ 11 కెవి సబ్ స్టేషన్ నందు ప్రత్యేక ఆక్వా పీడర్ను ప్రారంభించి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల సహకారంతో రైతులకు ప్రత్యేక పీటర్ ద్వారా 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరాను అందించడం జరుగుతుందన్నారు, రైతులకు, ఆక్వా రైతులకు ఇదొక గొప్ప శుభ పరిణామంగా ఉందన్నారు, మండలంలోని ప్రతి గ్రామం నుంచి 24 గంటలు త్రీఫేస్ పూర్తి చేస్తారన్నారు, తీర ప్రాంత గ్రామాలలో అటవీ ఆక్షేపంలో ఉన్న కారణంగా త్వరలో జరగబోయే అసెంబ్లీలో అటవీ ఆంక్షలు గురించి చర్చిస్తానని తెలిపారు, వాకాడు మండలంలోని పనిచేస్తున్న ట్రాన్స్కో ఏఈ, ఏడి, డిఈ, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాన్స్కో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏడి చిన్నయ్య, ఏ ఈ విజయలక్ష్మి, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, కల్లూరు హరీష్ బాబు నాయుడు, ఏం బేటి పోలయ్య.దువ్వూరు జనార్దన్ రెడ్డి, ట్రాన్స్ కో సిబ్బంది,తదితరులు ఉన్నారు.



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, డిఆర్‌డిఎ సంయుక్తంగా ఈ నేల 18వ తేదీన స్థానిక పలమ నేరు శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో జరగనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు శాసన సభ్యులు అమర్‌నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల సచివాలయం నుంచి కనీసం 50 మంది నిరుద్యోగ యువత తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ మెగా జాబ్ మేళాలో 25 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, కనీస విద్యార్హతగా పదవ తరగతి, ఇంటర్, ఐ.టి టి, డిగ్రీ, బీ.టెక్, బీ.ఫార్మసీ, డి.ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరు కావచ్చని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళా, పురుష అభ్యర్థులు అర్హులని,ఈ మేళాలో రూ.13,500 నుండి రూ.30,000 వరకు వేతనం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయవలసిందిగా తెలియజేస్తున్నాము. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8465830771, 6300954441 లకు సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి చైతన్య, స్కిల్ హబ్ కోఆర్డినేటర్లు సిసింద్రి, రసూల్ పాల్గొన్నారు.



# పిల్లలకు స్టేషనరీ పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా జన్మదినం కానుకగా సంస్థలు వారు ఆంధ్రప్రదేశ్ లోనే 108 గిరిజన గ్రామాలను దత్తత తీసుకున్నారు. అందులో ఒక గ్రామం శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి వారు వేదాం చిన్నమిట్ట కండ్రిగ గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకోవడం అందరికీ తెలిసిందే . ఈరోజు ఆ గ్రామంలోని మహిళలకు కొత్త చీరలు, స్కూల్ విద్యార్థులకు స్టేష నరీ, బిస్కెట్లు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో కన్వీనర్ పాండు రంగయ్య, చంగయ్య, లలితమ్మ, పూర్ణిమ, మంజుల పాల్గొన్నారు.



నేటితో ముగియనున్న ఇంటర్ ప్రాక్టికల్స్

### 4వ రోజు స్పెల్‌కు

# 65 మంది గైర్హాజరు : ఆర్ఐఓ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈనెల 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు మంగళ వారంతో ముగియనున్నాయి. స్పెల్–2లో భాగంగా 4వ రోజు సోమ వారం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 65 మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు ఆర్ఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షకు 2004 మందికి గాను 1978 మంది విద్యార్థులు హాజరుకాగా, మధ్యాహ్నం జరిగిన ప్రయోగ పరీక్షకు 2062 మందికి గాను 2023 మంది హాజరయ్యారని తెలియజేశారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులకు 90 పరీక్షా కేంద్రాలల్లో నిర్వహించిన పరీక్షలకు ఇప్పటికి వరకు 92శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి ఇంటర్ ప్రధాన పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి గర్వకారణం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న అపోలో డయాలిసిస్ క్లినిక్ దేశస్థాయిలో గొప్ప గుర్తింపు సాధించింది. అపోలో ఫౌండర్ డే--2026 సందర్భంగా చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో, కుప్పం అపోలో డయాలిసిస్ క్లినిక్‌కు ఆల్ ఇండియా బెస్ట్ అపోలో డయాలిసిస్ క్లినిక్ అవార్డు లభించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును క్లినిక్ ఇన్‌చార్జ్ జి. సుబ్రహ్మణ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ అవార్డు తమ టీమ్ చేసిన నిరంతర కృషికి, రోగులకు అందిస్తున్న నాణ్యమైన సేవలకు లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు. ఫౌండర్ డే వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న అపోలో డయాలిసిస్ కేంద్రాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న క్లినిక్‌లను ఎంపిక చేయగా, కుప్పం క్లినిక్ ఈ గౌరవాన్ని అందుకోవడం స్థానిక ప్రజలకు గర్వకారణంగా మారింది. ఈ విజయంలో సహకరించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు మరియు అన్ని సిబ్బందికి శ్రీ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.



# సంకల్పంతో ముందుకు వెళ్ళాలి

**– శ్రీకాళహస్తి తెలుగుదేశం పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కులాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ అలజడులు సృష్టించాలని చూస్తున్న వైసీపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వజ్ర సంకల్పంతో ముందుకు వెళ్ళాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ పిలుపునిచ్చారు. కొంతమంది జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులం, మతం, ప్రాంతాన్ని వాడుతూ మనమధ్య విభజన తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలనుకునే కుతంత్రాలను ప్రజలకు తెలియ పరచి వైసిపి యొక్క అరాచక సంస్కృతిని కూకటి వేళ్ళతో పెకలించి సమూలంగా నాశనం చేయడానికి ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైనికుడిలా క్రమశిక్షణతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసినప్పుడు సూచించారని కిషోర్ తెలిపారు. వైసిపి సైకో మూకలు చేస్తున్న తప్పులను, పాపాలను కులాలకు ఆపాదించాలనుకుంటే, దానిని ఏ కులమూ ఒప్పుకోదని, స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు కాపులకు మేలు చేసింది తెలుగుదేశం పార్టీయే అని, తెలుగుదేశం పార్టీ నిరంతరం కాపుల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని, ఇది ఒక నినాదం మాత్రమే కాదు, ఒక చరిత్ర అనే విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. జగన్ రెడ్డి కానీ, అతని సైకో మూకలు గాని ఎన్ని రకాలుగా కుట్రలు చేసినా కాపులని, టీడీపీ నుంచి దూరం చేయలేరని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్నది చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అని, తోక జాడించే ఆకు రౌడీలను అధః పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు.



## చిన్నశేషవాహనంపై వేణు గోపాల కృష్ణుడి అలంకారంలో కల్యాణ శ్రీనివాసుడు

### కర్పూర నిరాజనాలకు సమర్పించిన భక్తజనం





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీనివాసుడు వేణుగోపాల కృష్ణుడి అలంకారంలో చిన్నశేష వాహనంపై కొలువై భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రెండో రోజు ఉదయం శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్న శేష వాహనాన్ని అధిష్టించారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారిప్రకృతి. విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తాడు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణబట్టార్ బాలాజి రంగాచార్యులు, టెంపుల్‌ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హంస వాహనాలపై శ్రీనివాసుడు చిద్విలాసం

### పరవశించిన భక్తజనం... గోవింద నామ స్మరణలతో మారుమ్రోగిన శ్రీనివాసమంగాపురం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం, రాత్రి హంస వాహనాలపై విహరించారు. రాత్రి స్వామివారు సరస్వతి దేవి అలంకరణతో హంస వాహనాన్ని అధిష్టించి భక్తులకు మాడా వీధుల్లో అభయమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు. శ్రీనివాసమంగాపురం గోవింద నామస్మరణలతో మారుమోగింది. పాలను నీళ్లను వేరు చేసే శక్తి ఉన్న హంస సరస్వతి దేవికి వాహనంగా ఉంటుంది. అలాంటి సరస్వతి దేవి అలంకరణలో స్వామి వారు హంస వాహనంపై భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో జేఈవో





వీరబ్రహ్మం ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణ బట్టార్ బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 10 తేదీ నుంచి 23 వతేదీ వరకు జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలను చెన్నై వాస్తవ్యులు వ్యాపారవేత సయ్య దొరై నాగ రాజన్ భక్తుడు సమర్పించారు. మేనేజర్ పి.నాగేంద్రరావు భక్తుడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ దేవస్థానం అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ సురేష్ గురుకుల్ నిరంజన్ గురుకుల్ పాల్గొన్నారు.



## సూర్యప్రభ వాహనంపై శ్రీకపిలేశ్వరస్వామివారి కటాక్షం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన సోమవారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వర స్వామివారు సూర్యప్రభ వాహనంపై కటాక్షించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. చీకటిని ఛేదించి లోకానికి వెలుగు ప్రసాదించేవాడు సూర్యుడు. సూర్యుని ప్రభ లోకబంధువైన కోటిసూర్యప్రభామూర్తి శివదేవునికి వాహనమైంది. మయామోహాంధకారాన్ని తొలగించే సోమస్కంద మూర్తి, భక్తులకు సంసారతాపాన్ని తొలగిస్తున్నారు. అనంతరం శ్రీ స్కోమస్కందమూర్తి, శ్రీకామాక్షి దేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం ఘనంగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలు, చందనంతో అభిషేకం చేశారు. వాహన సేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.







## వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం

### అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా మెట్లపూజ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం సోమవారం తెల్లవారుజామున తిరుపతిలోని అలిపిరి పాదాలమండపం వద్ద వైభవంగా జరిగింది. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ పి.ఆర్.ఆనందతీర్థాచార్యులు ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. పి.ఆర్.ఆనంద తీర్థాచార్యులు మాట్లాడుతూ బ్రహ్మముహూర్తంలో కాలినడకన మెట్లను అధిరోహించి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని చెప్పారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని వివరించారు. అనంతరం పాదాలమండపం వద్ద సంప్రదాయబద్ధంగా మెట్లపూజ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 3 వేల మందికిపైగా భజన మండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలగిరులను అధిరోహించారు.









జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |



## ఉనిసిగానిపల్లెలో టీడీపీలోకి 20 వైసిపి కుటుంబాలు

**కుప్పం, మేజర్ న్యూస్:** రామకుప్పం మండలం ఉనిసిగానిపల్లె గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. గ్రామాభివృద్ధి, రాష్ట్ర ప్రగతి దిశగా ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీ బాట పట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం లు నూతనంగా చేరిన కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి, తెలుగుదేశం పార్టీ కుటుంబంలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలోకి వస్తోందని, ప్రజలకు సంక్షేమంతో పాటు భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు టీడీపీ బలపడుతోందని, ప్రజల నమ్మకం మరింత పెరుగుతోందని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉనిసిగానిపల్లె గ్రామ అభివృద్ధికి టీడీపీ ప్రత్యేకంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రప్ప స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భూ కబ్జాదారుల పై చర్యలు చేపట్టాలి

**– మాదిగ దళ పోరాట సమితి నాయకులు డిమాండ్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**
పెనుమూరు మండల కేంద్రం లోని మాదిగ కులానికి చెందిన నీల కుటుంబ సభ్యులకు రెవిన్యూ అధికారులు న్యాయం చేయాలని మాదిగ దళ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితురాలు నీల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ ఎండీపీఎస్ నాయకులు సోమవారం సాయంత్రం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏండీపీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ, కోర్ కమిటీ సభ్యులు తిరుపతి జిల్లా అధ్యక్షులు తేనెపల్లి గురు శంకరప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు వేలూరు పురుషోత్తం మీడియాతో మాట్లాడుతూ... 429 / 2 ఎల్, 429 / 2 జీ మొత్తం 98 సెంట్లు నివాస స్థలం ఉండేదన్నారు. ఈ క్రమంలో సంబంధిత స్థలంలో దాదాపు 4000 అడుగులను మినహాయించుకుని మిగిలిన స్థలంలో 17 ప్లాట్లుగా వేసి విక్రయించారన్నారు. దాదాపు 25 సంవత్సరాల అనంతరం నీల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసిన వారిలోని గీతాంజలి, వెంకటేష్, అంజి తదితరులు నీలకు చెందిన మిగులు భూమిని సైతం కబ్జా చేసి తమ ఇంటి స్థలంలో కలిపేసుకున్నారని, విషయాన్ని ప్రశ్నిస్తున్న నీల కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి దిగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తగు న్యాయం చేసి బాధితులను ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఇక ఈ కార్యక్రమంలో ఎండీపీఎస్ నాయకులు, నీల కుమారులు భాష, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## నెయ్యిలో కల్తీ జరిగిందని కరుణాకర్ రెడ్డే ఒప్పుకున్నారు

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మేజర్ న్యూస్:** కల్తీ నెయ్యికి పాల్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు శ్రీవారు త్వరగా శిక్ష వేయాలని కోరుతూ ఆదివారం ర్యాలీ నిర్వహించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో కల్తీ నెయ్యి జరిగిందని ఎన్ డిడిబి, సిట్ నిర్ధారించాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పునరుద్ఘాటించారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డు ప్రసాదాల్లో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకుంటే కరుణాకర్ రెడ్డి జరగలేదని బొక్కుతున్నాడని ఆయన తెలిపారు. వీరిద్దరి అభిప్రాయాలను బేరీజు వేస్తూ నేను మాట్లాడిన మాటలను వైసీపీ నాయకులు, కొన్ని పత్రికలు వక్రీకరించారని ఆయన ఆరోపించారు. కల్తీ నెయ్యి పాపాత్ములకు మంచి బుద్ధి కలిగించాలని అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరి కాయలు కొట్టి శ్రీవారిని మొక్కామని ఆయన గుర్తు చేశారు. కరుణాకర్ రెడ్డి చెంచాలు పసుపు నీళ్లు చల్లినా, పొర్లు దండాలు పెట్టినా చేసిన పాతకం పోదని ఆయన అన్నారు. అయోధ్య కు పంపిన లడ్డూల తయారీకి హైదరాబాద్, పలమనేరు డైరీల నుంచి నెయ్యి తెప్పించినట్లు కరుణాకర్ రెడ్డి, పేర్ని నానీలు చెప్పారని ఆయా న గుర్తు చేశారు. అంటే మిగిలిన లడ్డూల్ని కల్తీ నెయ్యి తో చేసినట్లు కరుణాకర్ అంగీకరించారని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకుని నిజం ఒప్పుకుని హిందువులకు ముఖ్యంగా శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా కరుణాకర్ రెడ్డి గోబెల్స్ తరహాలో పదే పదే అబద్ధాలు చెబితే నిజమవుతుందనే భ్రమలో ఉన్నారని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. ఎన్ డిడిబి, సిట్ నెయ్యి కల్తీ జరిగిందని నివేదికలు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఆదివారం జనసేన నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే వ్యాఖ్యలను వైసీపీ పాంప్లెట్ సాక్షి వక్రీకరించిందని ఆయన తెలిపారు. సాక్షిపై న్యాయ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్ లో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన హాకింగ్స్ పాఠశాల వార్షిక క్రీడా వారోత్సవాలు





**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం లోని హాకింగ్స్ పాఠశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడా వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. పాఠశాల వ్యవస్థాపకులు హఫీజ్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రి.కె.జి. నుండి 11 వ తరగతి ఉన్న విద్యార్థులకు అనేక విభాగాలలో రకరకాల క్రీడలు నిర్వహించారు. మొదటి రోజున నిర్వహించిన వివిధ రకాల క్రీడలతోపాటు విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది. క్రీడా వారోత్సవాలలో చివరి రోజున ఫైనల్ మ్యాచ్ లను వీక్షించడానికి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు రావడం విశేషం. ఈ సందర్భంగా హఫీజ్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయని, క్రీడలలో గెలుపోటములు సహజమని అన్నారు. ఏ క్రీడాకారుడు ఆత్మహత్యకు పాల్పడడని ఆత్మస్థైర్యమే అందుకు కారణమని, క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లి జిల్లా, రాష్ట్రస్థాయిలలో రాణించి, దేశానికి సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడా వారోత్సవాలలో విద్యార్థులు చక్కగా రాణించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు వసంత్, సందీప్, చిన్న రెడ్డి, దేవా, అల్లేన్ లను అభినందించారు. తమ పాఠశాల మొదటి నుండే నాణ్యమైన విద్యతోపాటు ప్రతి శనివారం క్రీడలను ప్రోత్సహించే విధంగా బ్యాగ్ ఫ్రీ డే గా ప్రకటించామని దర్శకులు షబ్బీర్, రఫీక్ తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొనేలా వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఛాంపియన్ ట్రోఫీని బ్లూ హౌస్ గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు చీఫ్ గెస్ట్ డాక్టర్ సురేష్ మునిరత్నం, ప్రిన్సిపాల్ మిల్లర్, వైస్ ప్రిన్సిపాల్ అరుణా సింగ్ చౌహన్, కోర్డినేటర్ నాదియా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అబద్ధాలకు.. పవన్ డ్రామాలకు కాలం చెల్లింది

**– ఓట్టూరు కిషోర్ యాదవ్**
**– కూటమి ప్రభుత్వంపై మండల ఓట్టూరు కిషోర్ యాదవ్ విమర్శలు**



**నాయుడుపేట,మేజర్ న్యూస్:**
నాయుడుపేట వైకాపా మండల అధ్యక్షులు ఓట్టూరు కిషోర్ యాదవ్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.లడ్డూ వివాదం: తిరుమల లడ్డూపై సీఎం నారా చంద్రబాబు నాయుడు నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని, విచారణ సంస్థలు ఏమీ లేదని తేల్చినా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తీరులడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి పవన్ కళ్యాణ్ మెట్లు కడగడం వంటి నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రజల ఆగ్రహంప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన హితవు పలికారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిగ్గులేకుండా అబద్ధాలు ఆడుతున్నారు. లడ్డూలో నెయ్యి కలిసింది అని సుప్రీం కోర్టు, సీబీఐ చెప్పకపోయినా.ఇంకా ఆ పాత పాటే పాడుతున్నారు" అని ధ్వజమెత్తారు.పవన్ కళ్యాణ్ ఒక నటుడు.మెట్లు కడుగుతూ డ్రామాలు ఆడుతున్నారు. అధికారం ఇచ్చింది ఇతరులపై బురద చల్లడానికి కాదు, ప్రజల కడుపు నింపడానికి" అంటూ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ అబద్ధాల పాలన ఎంతో కాలం సాగదు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే వీరికి అసలైన సినిమా చూపిస్తారు" అని హెచ్చరించారు.

**పాలన సున్నా.. విమర్శలు వంద:** రెండున్నరేళ్లు గడిచినా అభివృద్ధి అంటే ఏంటో చూపించకుండా, కేవలం విమర్శలతోనే కాలం గడుపుతున్నారని కిషోర్ యాదవ్ మండిపడ్డారు.

**–పాలన సున్నా.. విమర్శలు వంద :** రెండున్నరేళ్లు గడిచినా అభివృద్ధి అంటే ఏంటో చూపించకుండా, కేవలం విమర్శలతోనే కాలం గడుపుతున్నారని కిషోర్ యాదవ్ మండిపడ్డారు.అధికారం ఉంది కదా అని ఇతరులపై బురద చల్లడం మానేసి, ప్రజల కోసం పని చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మిమ్మల్ని రోడ్ల మీద నిలదీస్తారని గట్టిగా హెచ్చరించారు.

# ప్రకృతి వ్యవసాయ సాగు విధానం విస్తరణపై చర్చ



**రామచంద్రపురం మేజర్ న్యూస్** ప్రకృతి వ్యవసాయ సాగు విధానం విస్తరణ, ప్రకృతి వ్యవసాయ సాగు విధానం లో ఎదురయ్యే సమస్యలు, రైతు సాధికార సంస్థ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, కార్యకర్తల సమస్యలను తెలుసుకునేందుకు ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు ప్రధాన కార్యాలయం నుంచి హెచ్ఆర్ అండ్ జెండర్ ఆడిట్ విభాగం నుంచి కన్సల్టేషన్ జెండర్ అరుణ జట్టు సోమవారం మండలంలోని కుప్పంబాదూరు సందర్శించారు. కుప్పం బాదూరులోని కమ్యూనిటీ హాల్లో రైతులు మహిళా సంఘం సభ్యులతో పాటు రైతు సాధికార సంస్థ కార్యకర్తలతో వేరేవేరుగా చర్చించారు ఈ చర్చల్లో ప్రకృతి వ్యవసాయ సాగు విధానానికి రసాయనిక ఎరువుల వినియోగ సాగు గల తేడాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘ సభ్యులను సంఘంలో సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆరా తీశారు. పెరటి తోటలు సాగు ద్వారా ఆర్థిక, ఆరోగ్య అభివృద్ధితోపాటు ప్రయోజనాలను చర్చించారు. కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ఎదుంవుతున్న సమస్యలు, విస్తరణలో ముందుకెళ్లడానికి ఎదురవుతున్న ఆటంకాలపై ఆరా తీశారు. ఈ క్రమంలోనే ప్రకృతి వ్యవసాయ విధాన విస్తరణలో తీసుకోవలసిన తీసుకోవాల్సిన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే రైతులను పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ సాగు వైపు ప్రోత్సహించలేకపోవటానికి గల కారణాలను తోపాటు పూర్తి స్థాయిలో విస్తరణ చేయాలంటే ఏ విధంగా ముందుకు వెళ్లాలో అన్న అంశాలపై చర్చించారు. మార్కెటింగ్ పై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుకూలంగా ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటే ప్రకృతి వ్యవసాయ సాగుతోనే సాధ్యమవుతుందని తద్వారా మానవుని ఆరోగ్యమే కాకుండా భూమి ఆరోగ్యం కూడా చక్కగా ఉంటుందని చెప్పారు. రైతులను పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానవైపు ప్రోత్సహించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ గుంటూరు కార్యాలయం నుంచి శ్రీకర్, హైదరాబాద్ కార్యాలయం నుంచి ప్రశాంతి విశాఖపట్నం కార్యాలయం నుంచి హేమలత తిరుపతి జిల్లా అదనపు డిపిఎం పట్టాభిరెడ్డి, తిరుపతి జిల్లా హెచ్ఆర్ అండ్ జెండర్ గీతారాణి, మోడల్ మండల టీం లీడర్ విమల ఎస్ ఆర్ పి భానుమూర్తి రైతు సాధికార సంస్థ కార్యకర్తలు రైతులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమలలో వ్యాపారస్తులపై విజిలెన్స్ దాడులను అరికట్టండి

## చైర్మన్ ను కలిసి విన్నవించిన టిడిపి నేత జేబీ శ్రీనివాస్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుమలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు చెందిన షాపులపై టీటీడీ విజిలెన్స్ అధికారులు అక్రమంగా దాడులు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేబి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ బిఆర్ నాయుడు ను టిడిపి సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ తిరుమల వ్యాపారస్తులైన టీటీడీ సానుభూతిపరులను వెంటబెట్టుకుని కలసి విన్నవించారు. తిరుమలలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులకు చెందిన తట్టలు షాపులపై టీటీడీ విజిలెన్స్ అధికారులు నిత్యం దాడులకు గురి చేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల కు సంబంధించిన షాపులనే లక్ష్యంగా చేసుకొని విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి నాయకుల కు చెందిన తట్టలు షాపుల జోలికి మాత్రం విజిలెన్స్ అధికారులు వెళ్లడం లేదని, వారి వద్ద నుంచి నెలవారి మామూళ్లకు అలవాటు పడ్డారని ఆరోపించారు. గత ఐదేళ్లుగా తిరుమలలో వైసిపి నాయకులకు చెందిన అనాధికారికంగా తట్టలు పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యాపారస్తులపై విజిలెన్స్ అధికారులు వేధింపులకు పాల్పడకుండా సంబంధిత అధికారులకు చైర్మన్ ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు జేబీ శ్రీనివాస్ తెలిపారు.

## బంగారమ్మపేటలో

# స్వచ్ఛ రథం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని బంగారమ్మపేట పంచాయతీ నందు ఎంపిడిఓ ప్రమీలరాణి ఆదేశాలు మేరకు స్వచ్ఛరథం కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి ప్రణయ్ రాయ్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. స్వచ్ఛ రథం' పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ప్లాస్టిక్ వస్తువులు సహా ఐరన్, అట్టపెట్టెలు ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని.. దానికి బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయనుందన్నారు.వాటర్ బాటిళ్లు, పాలిథీన్ సంచులు, పాడైన ప్లాస్టిక్ వస్తువులు.. ఇలా ఇంట్లో పనికిరాని వాటిని బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా.. స్వచ్ఛరథం ద్వారా సేకరిస్తున్నారన్నారు.వ్యర్థాలు తీసుకుని ఇచ్చే నిత్యావసరాల్లో.. పప్పు, ఉప్పు, చింతపండు, సబ్బులు వంటివి ఉంటున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చెంచు కిషోర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిరణ్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు హామీలను అమలు చేయాలి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన యువతకు ఉపాధి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం వైఫల్యంపై సోమవారం కలెక్టరేట్ వద్ద ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను నిరాశలోకి నెట్టిన ఈ పాలన ప్రజావ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తోందని తెలిపారు. ఈ నెల 12న జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యలపై తక్షణమే చర్చ జరిపి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో అడ్డుకట్ట లేకుండా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా, డ్రగ్స్ ట్రేడ్ మాఫియాలకు ప్రభుత్వం పరోక్షంగా రక్షణ కల్పిస్తోందని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని కార్పొరేట్ లాభాల కోసం తాకట్టు పెట్టే విధానాలకు వ్యతిరేకంగా, ఈ నెల 14వ తేదీన మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు విక్రం, పూర్ణ, నాగరాజు, మోహన్, అశోక్, తారక్ పాల్గొన్నారు.



# నర్సింగ్ కాలేజీ కేసును సమగ్ర విచారణ చేయాలి

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** డిశ్మాంజలి ఆత్మహత్యలో ఎవరి ప్రమేయం లేదని సూసైడ్ నోట్ ద్వారా పేర్కొన్న వై ప్రవీణ్ పై కేసు నమోదు చేయడం బాధాకరమని, ఇది పూర్తిగా రాజకీయ కుట్రలో భాగంగానే కేసు నమోదు చేశారని, నర్సింగ్ కళాశాల కేసును సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీకి తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు విద్యార్థి సంఘం నాయకులు సోమవారం మహిళా యూనివర్సిటీ ఎదురుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలు ఆత్మహత్యలో ఎవరు ప్రమేయం లేదని సూసైడ్ నోట్ ద్వారా తెలియజేసినప్పటికీ ప్రవీణ్ పై కేసు నమోదు కావడం రాజకీయ కుట్రలో భాగమనే భావన వ్యక్తం అవుతుందని ఆరోపించారు. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. కావాలని ఉద్దేశపూర్వకంగానే వై ప్రవీణ్ భవిష్యత్తును దెబ్బతీసేందుకు కేసులు నమోదు చేశారన్నారు.ఈ సమావేశంలో వాల్మీకి విద్యార్థి సంఘం వినూత, బిడివిఎస్ విద్యార్థి నాయకులు యుగంధర్, నవ సమాజ ఫెడరేషన్ వినూత, నవ సమాజ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు నాగార్జున, పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో రోసనూరు విద్యార్థులు సత్తా



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి అండర్ 17,అండర్ 15 రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ లో పెళ్లకూరు మండలం రోసనూరు రాజుపాలెం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.కె ముత్యాలయ్య బంగారు పతకం,ఎం చరణ్ కంస్య పతకం,పి. నిరూష రజత పథకం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అవుల శ్రీనివాసులు,రేజ్లింగ్ కోజ్ ఉదయ్ కుమార్,పి.ఈ.టి సి.హెచ్ చంద్రయ్య విద్యార్థులను అభినందించారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం నగర పాలక కార్యాలయంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్ పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో విచారించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్పెల్ కు 65 మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు స్పెల్-2లో భాగంగా 4వ రోజు సోమవారం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 65 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షకు 2004 మందికి గాను 1978 మంది విద్యార్థులు హాజరుకాగా, మధ్యాహ్నం జరిగిన ప్రయోగ పరీక్షకు 2062మందికి గాను 2023 మంది హాజరయ్యారని తెలియజేశారు. ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు నేటితో ముగుస్తాయన్నారు.

## నగరంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు




**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగరంలోని వివిధ ప్రదేశాలను నగర పాలక కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం దొడ్డిపల్లి, మురకంబట్టు రోడ్డు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ నేపథ్యంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మధ్యాహ్నం సంజయ్ గాంధీ నగర్‌లోని అన్నాక్యాంటీన్లు తనిఖీ చేసి, భోజనాల నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న వారితో మాట్లాడి నాణ్యత ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా.పి లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, ప్రజల నుండి 52 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు చిత్తూరు సబ్-డివిషన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.



## బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులు మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో ఓ ఓ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. వైజాగ్ నుంచి బెంగళూరు వైపు వెళుతున్న ఓ ప్రయాణికుడు తిరుపతిలో ఓ ప్రైవేటు బస్సులో బెంగళూరుకు బయలుదేరారు. ఆ బస్సు పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి సమీపంలో వెళుతుండగా ప్రయాణికులకు మరుగుదొడ్డి అవసరం కావడంతో బస్సును ఆపారు. ప్రయాణికులందరూ టీ తాగేందుకు దిగడంతో, ఆ ప్రయాణికులు దిగకుండా ఫోను రింగ్ అవుతున్నప్పటికీ కూడా పట్టించుకోకుండా ఉండడంతో, తోటి ప్రయాణికులకు అనుమానం వచ్చింది. దీంతో సమాచారాన్ని డ్రైవర్‌కు చెప్పడంతో డ్రైవర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు అయితేపల్లి సమీపంలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారికి చేరుకొని బస్సులో మృతి చెంది ఉన్న ప్రయాణికులు పరిశీలించారు. ఈ ప్రయాణికుడి పేరు శేఖర్‌గా నమోదు అయింది. ఇతను వైజాగ్ నుంచి బెంగళూరుకు వెళుతున్నారు. మృతదేహాన్ని కింది గురించి శవపరీక్షల నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మృత్తిడి పూర్తి వివరాలు ఇంతవరకు తెలియ రాలేదు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష శాఖ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.గౌరీశంకర్ రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్టీఈ 12(1) సీ చట్టం ప్రకారం పేద వెనకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. 2026-27 విద్యా సంవత్స రానికి గాను జిల్లాకు 25శాతం సీట్లు ఉచితంగా కేటాయిస్తామని వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు వారి నివాస ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు ఆన్లైన్లో నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 20నుంచి మార్చి 10వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.



## లడ్డూ కల్తీ జరగలేదని స్పష్టమైనా కుట్రలు ఆపడం లేదు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిని పక్కనపెట్టి, కేవలం తిరుమల లడ్డూ వివాదాన్నే అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తోందని నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలు స్పష్టం చేసినా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్త కుట్రలకు తెరలేపుతున్నారన్నారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభు త్వం వాస్తవాలను గ్రహించి, తమతప్పును ఒప్పుకుంటూ భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## శ్రీనివాసమంగాపురం బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు






**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ చేపట్టిన విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాలు, జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. ఇవి బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సవంగా మారుస్తున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్న, మధ్య, పెద్ద పరిమాణాల్లో సుమారు 75కు పైగా అద్భుతమైన ఇల్యూమినేషన్ బోర్డులు ఏర్పాటు చేశారు. నాలుగు మాడ వీధులలో గరుత్మంతుడిపై మహావిష్ణువు, లక్ష్మీదేవి, ఆభరణాల వేంకటేశ్వర స్వామి, వినాయకుడు, లక్ష్మీ, గజవాహనం, ఆదిశేషుడిపై మహావిష్ణువు, దశావతారాలు, అష్టలక్ష్మీ తదితర రూపాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అదేవిధంగా, శ్రీనివాసమంగాపురం--చెర్లోపల్లి పరిసర ప్రాంతాల్లో దశావతారాలు, అష్టలక్ష్మీలు, శ్రీవేంకటేశ్వర స్వామి, మహావిష్ణువు--లక్ష్మీదేవి, గజవాహనంపై లక్ష్మీదేవి, శంఖు--చక్రాలు, ఏనుగులు, కమలాలు, వారాహావతారం, తోరణాలు, చిన్న లక్ష్మీదేవి రూపాలు, అభయహస్తం, వజ్రకిరీటం, కటిహస్తం, నైన్‌వాట్స్ తోరణాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చెర్లోపల్లి--శ్రీనివాసమంగాపురం, చంద్రగిరి--కాలూరు మార్గాలు, జాతీయ రహదారుల వెంట ఎల్.ఈ.డి లైట్లతో డిజైన్ చేసిన ఆర్చ్‌లు ఏర్పాటు చేశారు. పుదిపట్ల జంక్షన్, శ్రీనివాసమంగాపురం--తిరుపతి పరిసరాలు, ఆలయ పుష్కరిణి, ఆలయం లోపల మరియు వెలుపల, నాలుగు మాడ వీధులు, కార్ పార్కింగ్ ప్రాంతం, శ్రీనివాసమంగాపురం--నరసింగాపురం జంక్షన్, చంద్రగిరి బస్టాండ్, శ్రీనివాస మంగాపురం రైల్వే గేట్ తదితర ప్రాంతాలు రాత్రి వేళల్లో రజతంలా మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను అందిస్తున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు మూడు నెలల ముందుగానే టీటీడీ ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది విద్యుత్ అలంకరణల ఏర్పాట్లను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.



**మైమరిపిస్తున్న పుష్పాలంకరణలు...** శ్రీనివాసమంగాపురం ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అలంకరణకు దాదాపు 10 టన్నుల పుష్పాలను వినియోగించనున్నారు. ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు విదేశీ జాతుల పుష్పాలు కూడా ఉన్నాయి. వాహన సేవల సందర్భంగా స్వామి, అమ్మవార్లను సువాసనభరితమైన పుష్పాలతో విశేషంగా అలంకరించనున్నారు. ఆలయం ముందు వివిధ రకాల పుష్పాలతో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు, స్వామి, అమ్మవార్ల రూపాలను ప్రతిబింబించే పుష్ప బోర్డులు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి.

## బర్డ్ ఫ్లూ కళంకంతో అప్రమైత్తమైన జిల్లా అధికారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఇటీవల కార్వేటిన గరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న పౌల్ట్రీ షెడ్‌లలో ఇటీవల వందల కోళ్లు మృతి చెందింది. దీంతో ఇలా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయాలని సూచించారు. కోళ్ల మృతి చెందిన ప్రాంతాలను జిల్లా వైద్య అధికారిని సుధారాణి బృందం సోమవారం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక ప్రజలకు నిషేధిత ప్రాంతాలకు వెళ్ళరాదని సూచించారు. స్థానిక ప్రాంతంలో మన మండల వైద్యాధికారిని పర్యవేక్షణ బృందం నిత్యం ప్రజలకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ డిపిఎంఓ, డాక్టర్ అనిల్ కుమార్ డి ఎస్ ఓ, , శ్రీవాణి జిల్లా ఏపీడమాలజిస్ట్, మోహన్ శెట్టి ఏంపిహెచ్ఓ సంఘటన స్థలంలో పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ పాదయాత్రకు ఘన స్వాగతం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** గతంలో టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అక్రమకేసుల రీత్యా జైలులో ఉన్న సమయంలో, ఆయన క్షేమంగా బయటకు రావాలని కాంక్షిస్తూ ప్రముఖ నిర్మాత బండ్లగణేష్ మొక్కుకున్నారు. ఆ మొక్కును తీర్చుకునేందుకు హైదరాబాద్ నుండి తిరుపతికి చేపట్టిన పాదయాత్ర సోమవారం సాయంత్రానికి తిరుపతికి చేరుకుంది. తిరుపతి నగరంలోని జీవకోన జంక్షన్ వద్ద బండ్లగణేష్‌కు తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం బండ్ల గణేష్‌కి కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి, స్వామి వారి ఆశీస్సులు బండ్లగణేష్‌కు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. పాదయాత్రలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా బండ్ల గణేష్‌కు స్వాగతం పలికారు. జీవకోన నుండి అలిపిరి వరకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, చంద్రబాబు అభిమానుల నడుమ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. నాయకులు బండ్ల గణేష్‌కు సంఘీభావం తెలిపి పాదయాత్రలో అలిపిరి వరకు తోడుగా నడిచారు. ఈ కార్యక్రమంలో గంజి సుధాకర్ రెడ్డి, జగన్నాథం వెంకట్‌రెడ్డి, శంకర్, పెంచలయ్య, రవిశేఖర్ రెడ్డి, రవీంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.





## తిరుపతి లడ్డుపై విష ప్రచారం ఆపాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న ఆరోపణలపై నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందంటూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లడ్డు తయారీలో ఎటువంటి జంతువుల కొవ్వు లేదా ఆయిల్ కలవలేదని సిట్ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా, కూటమినాయకులు ఇప్పుడు రసాయనాలు కలిసాయంటూ మాట మారుస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. తిరుపతి లడ్డు అంశంపై సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసిందన్నారు. నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలన్నారు.